

ఐటీఐ వద్ద గల కృష్ణ మందిరంలో స్వామివారి మూలవిరాట్



మారుతినగర్ మురళీకృష్ణ మందిరంలో కృష్ణుడి ప్రతిమ



స్వామివారి దర్శనం కోసం క్యూకట్టిన భక్తులు



సిరికొండలో పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంతోపాటు ఆయా మండలాలు, గ్రామాల్లో గల వైష్ణవ ఆలయాలకు ప్రజలు తరలివచ్చి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో భాగంగా ఆలయాల ఆవరణలో ఉట్టిలను ఏర్పాటు చేయగా, స్థానిక యువకులు, చిన్నారులు పోటీపడి మరీ వాటిని కొట్టారు. ఆయా గ్రామాల వీడీసీల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు ఏర్పాటు చేశారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పూజాకార్యక్రమాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీవిద్యార్థులు కృష్ణుడు, గోపిక, రాధ వేషధారణలతో ఆకట్టుకున్నారు.



నగరంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు



లొంక ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు..



నగరంలో ఇస్కాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు



పెద్దవాల్గోట్ ఇస్కాన్ మందిరంలో స్వామివారికి సమర్పించిన 56 రకాల ప్రసాదాలు



గన్నారంలో..



పడకల్‌లో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



నగరంలోని వినాయక్‌నగరలో..



పడకల్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు



కసాబ్ గల్లీలో..



ధర్పల్లిలో..



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో ఉట్టి కొడుతున్న యువకులు



ఆకుల కొండూర్ గ్రామంలో..

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



రాంపూర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్

క్లుప్తంగా

వర్సిటీలకు వీసీలను నియమించాలి



డిచ్‌పల్లి: రాష్ట్రంలోని యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్స్(వీసీ)లను నియమించాలని తెయూ పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రెగ్యులర్ వీసీ నియామకాలు చేపట్టకపోవడంతో యూనివర్సిటీలో అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు రవీందర్, వంశీ, యాదగిరి, మణికంఠ, సాయిప్రకాష్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: హైదరాబాద్‌లో ఈనెల 31 నుంచి నిర్వహించనున్న ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) 7వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ కోరారు. మండలంలోని ఘనపూర్ గ్రామంలో సోమవారం మహాసభల పోస్టర్లను వారు ఆవిష్కరించారు. మూడురోజుల పాటు మహా సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సంఘ ప్రతినిధులు రజిత, వాసరి శైలజ, సుమలత, దేవిక, నర్సుబాయి, భూదేవి, సుజాత, స్వాతి, ఇషిక పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లను అందించాలి



ధర్పల్లి: మండల కేంద్రంలో పూర్తయిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన ఇళ్లు లేని నిరుపేదలతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయకుంటే నిరుపేదలతో కలిసి ఆక్రమిస్తామని హెచ్చరించారు. నాయకులు దామోదర్, రమేష్, విలాస్, ఆసీస్, సులోచన, సత్యగంగు, జమున, షహానా బేగం తదితరులు పాల్గొన్నారు

అవినీతిపై విచారణ జరిపించాలి



నిజామాబాద్‌అర్బన్: శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారన్నారు. శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు నిఖిల్, దేవిక, మనోజ్, ముక్తశ్రీ, రాజు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



బాల్కొండ: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ అన్నారు. ముప్కాల్‌లో సోమవారం ఆయన హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండలంలో..

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో సోమవారం ఎస్సై సాయన్న స్థానికులకు హెల్మెట్ వాడకంపై అవగాహన వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

భారతదేశం సంస్కృతీసంప్రదాయాలకు నిలయం



మురళీకృష్ణ ఆలయంలో పూజలు చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నగరంలో గోమాతలను పూజిస్తూ..

సుభాష్‌నగర్: భారతదేశం సంస్కృతీసంప్రదాయాలకు నిలయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని దుబ్బలోగల శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గోమాతలకు పూజలు చేశారు. అనంతరం నాగారం ఇంద్రాపూర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరరై, మాట్లాడారు. హిందువులందరూ గోమాతను పూజించాలని, గోవులను సంరక్షించుకోవాలని సూచించారు. దేశం ధర్మమార్గం వైపు నడవడానికి కృష్ణుడి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలన్నారు. కార్పొరేటర్లు పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, సాధు సాయివర్ధన్, రాగి నారాయణ యాదవ్, నగర యాదవ సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్, కిరణ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ రూరల్: నగరంలోని పూలాంగ్ వద్ద గల విజయలక్ష్మి గార్డెన్స్‌లో ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంచాల శంకరయ్య ట్రస్టు నిర్వాహకుడు మంచాల జ్ఞానేందర్‌కు ఘనంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ శివకుమార్‌జీ వేడుకల్లో పాల్గొని, మాట్లాడారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌గుప్తా వేడుకల్లో పాల్గొని, పూజలు నిర్వహించారు. ఇస్కాన్ కంఠేశ్వర అధ్యక్షులు రామానంద రాయగౌరి దాస్, రామానంద ప్రభుదాస్, స్వామి యాదవ్ కమలాపురి, ప్రభు సభ్యులు బలరాం, నిదయ చంద్ రమణ గోపిష్ సాయిలు సారనంద్ దాస్, పెద్ద సాయన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ శివకుమార్‌జీ



ఇస్కాన్ వారు ఏర్పాటు చేసిన దేవతమూర్తులు..



మాట్లాడుతున్న రామానందరాయగౌరిదాస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,600	వెండి (కిలో)	90,500
22 క్యారెట్స్	68,635	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	35	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	35	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	35	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పషియన్)

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్-2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్-4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహాల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

సంక్షిప్తం

నేడు ఎమ్మెల్యే పర్యటన

ధర్పల్లి: ధర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



ఖలీల్‌వాడి: నగరంలో పలువురు బాధితులు గతంలో ఫోన్లు పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదో పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫోన్లను రికవరీ చేసి, నార్త్ సీఐ సతీష్, ఎస్సై వెంకట్రావు బాధితులకు అందజేశారు. రికవరీ చేసిన కానిస్టేబుల్ ప్రదీప్‌ను అభినందించారు.

సిరికొండ: మండలంలోని మెట్టుమర్రి తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బాల్‌సింగ్ గతంలో ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సోమవారం సిరికొండ ఎస్సై రామ్ ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. కానిస్టేబుళ్లు రాకేష్, దేవేందర్ ఉన్నారు.

ఎస్సైకి సన్మానం



సిరికొండ: మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై రామ్‌ను సోమవారం గడ్కోల్, కొండూర్ గ్రామాల కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా సన్మానించారు. సిరికొండ పీఏసీఎస్ చైర్మన్ గంగాధర్, సురేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సదానంద్‌రెడ్డి, రాజేంధర్‌రెడ్డి, గడ్కోల్‌కు చెందిన భానుచందర్, భాస్కర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, గంగారెడ్డి, చిన్న నర్సయ్య, అఖిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామంలో పలు బాధిత బీఆర్‌ఎస్ కుటుంబాలను సోమవారం రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. నాయకులు పాశంకుమార్, రఘు, సుధీర్, బిరిష్, గంగాదాసు, రాజేందర్, సుధాకర్, కాశీరాం, దాసు ఉన్నారు.